విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శుక్రవారం 22 నవంబర్ 2024 పేజీలు :5 వేల : 2.00

వచ్చే నెలలో కేబినెట్ విస్తరణ...

'స్థానిక' ఎన్నికల ముందే మరో రెండు స్కీమ్స్

మన వార్త రాష్ట్ర కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తున్నది. డిసెంబర్ 7వ తేదీతో రేవంత్‌రెడ్డి సర్కార్ కొలువుదీరి ఏడాది కాలం పూర్తవబోతున్నది. ఈ నేపథ్యంలో ఆ లోపే మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశం ఉన్నట్లు సమాచారం. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఎల్లుండి వెలువడబోతున్నాయి. దీంతో అధిష్టానం సైతం మంత్రివర్గ విస్తరణపై దృష్టి సారించినట్లు టాక్ వినిపిస్తున్నది. ఈ మేరకు అసెంబ్లీ సమావేశాలకంటే ముందే మంత్రివర్గ విస్తరణ పూర్తిచేసే చాన్స్ ఉందనే చర్చ రాజకీయ వర్గాల్లో టాక్ వినిపిస్తున్నది. శాసనసభలో ధరణికి గుడ్ బై...అసెంబ్లీ శీతాకాల సమావేశాలకు ముహూర్తం ఫిక్స్ అయింది. డిసెంబర్ 9 నుంచి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పలు కీలక బిల్లులకు ఆమోదం తెలిపే అవకాశం కనిపిస్తున్నది. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణికి గుడ్ బై చెప్పి సరికొత్తగా రూపొందించిన ఆర్వోఆర్ చట్టాన్ని ఆమోదించే చాన్స్ కనిపిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మరో ప్రతిష్టాత్మక కార్యక్రమం కులగణన సర్వేపై కూడా అసెంబ్లీలో చర్చించే అవకాశం ఉందని తెలుస్తున్నది. ఈ సర్వే ఆధారంగా బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వం కీలక ప్రకటన చేసే చాన్స్ ఉన్నట్లు సమాచారం.స్థానిక' ఎన్నికల ముందే మరో రెండు స్కీమ్స్థా నిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం కీలక ప్రకటనలు చేయబోతున్నట్లు తెలుస్తున్నది. హామీల అమలులో భాగంగా ఆసరా పెన్షన్లు, రైతు భరోసా పథకాలను ఎన్నికలకు ముందే అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.

ఉక్రెయిన్‌పై తొలిసారి ఖండాంతర క్షిపణిని ప్రయోగించిన రష్యా

రష్యా తొలిసారి ఉక్రెయిన్‌పై ఖండాంతర క్షిపణితో దాడి చేసింది. ఈ విషయాన్ని గురువారం కీవ్ వాయుసేన వెల్లడించింది.డెనిపర్ నగరంలోపై ఈ దాడి జరిగినట్లు పేర్కొంది. కచ్చితంగా ఏ రకం క్షిపణిని ప్రయోగించారో మాత్రం వెల్లడించలేదు. దీంతోపాటు ఎక్స్-47ఎం2 కింజల్ బాలిస్టిక్ క్షిపణిని కూడా ప్రయోగించినట్లు తెలిపింది.మరోవైపు ఉక్రెయిన్ ఆరోపణలపై స్పందించేందుకు రష్యా నిరాకరించింది. దీనిపై చెప్పేందుకు ఏమీ లేదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ పేర్కొన్నారు. ఇది తమ సైనికులను అడిగాల్సిన ప్రశ్న అని ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి ఖండాంతర క్షిపణి(ఐసీబీఎం)ని దీర్ఘశ్రేణి ఆయుధంగా పరిగణిస్తారు. కనీసం 5,500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం ఉంటేనే దీనిని ప్రయోగిస్తారు. భూగర్భంలో ఏర్పాటు చేసిన సిలోస్ నుంచి లేదా మొబైల్ వాహనాల పై నుంచి ప్రయోగించే అవకాశం ఉంది. ముఖ్యంగా ఘన ఇంధన ఐసీబీఎంను అత్యంత ప్రమాదకారిగా పేర్కొంటారు. 1957లో తొలిసారిగా సోవియట్ యూనియన్ దీనిని ప్రయోగించింది. ఆ తర్వాత అమెరికా 1959లో వీటిని విజయవంతంగా పరీక్షించింది. ఇక 3,000 కిలోమీటర్ల నుంచి 5,000 కి.మీ. లక్ష్యాలను ఛేదించే వాటిని మధ్యశ్రేణి బాలిస్టిక్ క్షిపణులుగా పరిగణిస్తారు. ఉక్రెయిన్‌కు తాము అందిస్తున్న దీర్ఘశ్రేణి క్షిపణులను రష్యా భూభాగంపై దాడికి వినియోగించుకునేందుకు ఆ దేశానికి అనుమతిస్తున్నట్లు బైడెన్ సర్కారు ప్రకటించింది. ఈ నిర్ణయంపై రష్యా తీవ్రంగా స్పందించింది. అధ్యక్షుడు పుతిన్ అణ్వస్త్ర ప్రయోగానికి మార్గం సుగమం చేసేలా ఓ దస్త్రంపై సంతకం చేశారు. దీంతో పాటు ఉక్రెయిన్‌కు సహకరించే దేశాలను యుద్ధంలో ప్రత్యర్థులుగానే భావిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో రష్యా భారీగా దాడి చేయవచ్చన్న నిఘావర్గాల సమాచారంతో నిన్ననే కీవ్‌లో అమెరికా సహా పలు దౌత్యకార్యాలయాను మూసివేశారు.

అమెరికాలో బాంబ్ సైక్లోన్ బీభత్సం

వాయువ్య అమెరికాలో మంగళవారం రాత్రి బాంబు సైక్లోన్ బీభత్సం సృష్టించింది. బలమైన గాలులు వీచడంతోపాటు భారీ వర్షాలు కురిశాయి.దీంతో విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చెట్లు నేల కూలడంతో ఇండ్లు దెబ్బతిన్నాయి. వాషింగ్టన్‌లోని లిన్‌వుడ్‌లో ఓ పెద్ద చెట్టు కూలిపోవడంతో ఓ మహిళ ప్రాణాలు కోల్పోయారు. శుక్రవారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.అత్యంత వేగంగా తీవ్రరూపం దాల్చిన ఈ భారీ తుపానును బాంబు తుఫాను అని పేర్కొంది. శాన్‌ఫ్రాన్సిస్కో బే ఏరియా, ఉత్తర కోస్తా, శాక్రమెంటో వ్యాలీలలో 20 సెంటీమీటర్ల వర్షం కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. శుక్రవారం వరకు నైరుతి ఒరెగావ్‌లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదలు రావచ్చునని సూచించింది. వాషింగ్టన్ స్టేట్‌లో బుధవారం ఉదయం 6 లక్షలకుపైగా ఇండ్లకు విద్యుత్తు సరఫరా లేదని వార్తలు వచ్చాయి.

పంచాయతీ ఎన్నికలకు సర్కారు కసరత్తు

జనవరిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు

గ్రామపంచాయతి కార్యాలయము
VOTE
పంచాయతీ ఎన్నికలకు సర్కారు కసరత్తు
జనవరిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు

పంచాయతీ ఎన్నికలను జనవరిలో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఆ లోపు ఆరు గ్యారెంటీల్లో భాగంగా హామీ ఇచ్చిన ఆసరా పింఛన్లను రూ. 4 వేలకు పెంచాలని భావిస్తోంది. అదే విధంగా రైతు భరోసాను కర్షకుల ఖాతాల్లో జమ చేయనుందని తెలుస్తోంది. ఈ నెల 6 నుంచి ప్రారంభమైన కులగణ ఈ నెల 30తో ముగియనుంది. ఆ రిపోర్ట్ ఆధారంగా స్థానిక ఎన్నికల రిజర్వేషన్లను ఖరారు చేసి స్థానిక ఎన్నికలను నిర్వహించనుంది. గ్రామాల్లో భూ వివాదాలకు కారణమైన ధరణి నిర్వహణ బాధ్యతను కూడా ప్రభుత్వం కేంద్ర సర్కారు సంస్థ ఎన్ఐసీకి అప్పగించింది.త్వరలో కొత్త ఆర్వోఆర్ చట్టాన్ని అమలు చేయనుంది. ఈ మేరకు డిసెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లుకు అమోదం తెలుపనుంది. స్థానిక సంస్థల్లో పాగా వేసి రాష్ట్రంలో బలమైన శక్తిగా ఎదగాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇటీవల వరంగల్ లో జరిగిన సభలోనూ సీఎం రేవంత్ రెడ్డి ఇదే విషయాన్ని చెప్పారు. స్థానిక సంస్థల్లో పాగావేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. డిసెంబర్ చివరి వారంలో షెడ్యూల్ విడుదలవుతుందనే చర్చ సాగుతోంది.అయితే జనవరి మొదటి వారంలో నోటిఫికేషన్ ఇచ్చి సంక్రాంతి తర్వాత ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని సమాచారం. మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తారని తెలుస్తోంది. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం వరకు పోలింగ్ నిర్వహించి.. అదే రోజు రాత్రి కల్లా ఫలితాలను ప్రకటించే అవకాశం ఉంది.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

కులగణన అధికారులకు ప్రజలందరూ సహకరించాలి

పావనిజంగయ్య యాదవ్

తెలంగాణ స్టేట్ ఇన్చార్జి, ఘాన్కర్ చారి,నవంబర్21,మనవార్త.
ఘట్కేసర్ మున్సిపాలిటీ చైర్పర్సన్ ముల్లి పావనిజంగయ్యయాదవ్ నివాసంలో కులగణన అధికారులకు వివరాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్పర్సన్ ముల్లి పావనిజంగయ్యయాదవ్ మాట్లాడుతూ దేశంలోనే తెలిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణన కార్యక్రమం చేపటిందని బడుగు బలహీన వర్గాలు, వెనుకబడిన కులాల జాబితాని సిద్ధం చేసి అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా మంచి నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం అని, కావున మేము సైతం మా యొక్క కుటుంబ వివరాలు కులగణన అధికారులు అందించామని తెలుపుతూ, అధికారులు ఖచ్చితత్వంతో కూడిన సర్వే నిర్వహించాలని, ఎక్కడ ఏ పొరపాటు జరగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా ప్రజలు కూడా కులగణన చేస్తున్న అధికారులకు సహకరించాలని అన్నారు.

శంకరపట్నంలో ప్రపంచ మత్స్య కారుల దినోత్సవ వేడుకలు

శంకరపట్నం:నవంబర్ 21(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్) శంకరపట్నం మండలం కేంద్రం కేశవపట్నం మార్కెట్ యార్డులో గురువారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు జరిగాయి.ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ముదిరాజ్ జెండాను అన్ని గ్రామాలలో అధ్యక్షుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ముదిరాజ్ జెండాతో మత్స్యకారుల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకొచ్చిన సంఘం ముదిరాజ్ మహాసభ అని మండల అధ్యక్షుడు పొలవేని బిక్షపతి అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె స్వరూప, మానకొండూర్ నియోజకవర్గం ఇంచార్జి గూళ్ల రాజు,మండల యూత్ అధ్యక్షుడు పోలు భరత్, పిట్టల సమ్మయ్య,ఎడ్ల తిరుపతి, పోలవేణి భాగయ్య, పప్పు రాజు,ఎడ్ల సదయ్య, ఎడ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

పొలానికి వేసిన విద్యుత్తు తీగతో వ్యక్తి మృతి

Network: 21 Nov 2024 07:59:55 GMT+05:30
Local: 21 Nov 2024 07:59:55 GMT+05:30
17°43'5.87"N 77°45'46.863"E
Unnamed Road
Sangareddy
Telangana

జహీరాబాద్, నవంబర్ 21 (మన వార్త): పంట పొలానికి రక్షణగా వేసిన విద్యుత్తు తీగ శాకుతో ఓ వ్యక్తి మృతి చెందాడు. మృతుడి కుమారుడు అఫ్రోజ్ తెలిపిన వివరాల ప్రకారం, జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండలం దేవరం పల్లి గ్రామ నివాసి నసీర్ సాబ్ తండ్రి బాబు సాబ్ (49), జహీరాబాద్ పట్టణంలో(దేవరంపల్లి) గ్రామస్థుల వివాహం ఈ నెల 20 వ తేదీన ఉండగా అదే రోజు ఉదయం జహీరాబాద్ కు వచ్చాడు. తమ సాయంత్రం తిరిగి వెలుతున్న సందర్భంలో చిలమామిడి జీర్లపల్లి మధ్యలో గల ఓ పొలం వద్ద కాల కృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లిన సందర్భంలో, పొలానికి రక్షణగా వేసిన విద్యుత్తు తీగ తగిలి, విద్యుత్తు శాకుతో చనిపోయాడని మృతుడి కుమారుడు పోలీసులకు ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నాడు. పొలం చుట్టూ అక్రమంగా విద్యుత్తు తీగను అమర్చి తన తండ్రి చావుకు కారణమైన పొలం యజమానిపై చట్టరీత్య చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబీకులు కోరుతున్నారు.

జలమండలి అధికారులు మళ్లీ నిర్లక్ష్యం వహిస్తే...

-జల మండలి ముందు స్థానికులు మహిళలతో ధర్నా నిర్వహిస్తాం.. ఐద్వా..

జల మండలికి వినతి పత్రం అందజేశారు.

-మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 21 మన వార్త ప్రతినిధి అంతోని : మల్కాజ్గిరి జిల్లా మౌలాలి 138 డివిజన్ లోనీ పిల్లి నర్సింగరావు కాలనీ లో మంచి నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా మండల కార్యదర్శి పి.మంగ మాట్లాడుతూ.పిఎన్ఆర్ కాలనీలో మంచి నీళ్లు రెండు మూడు రోజులకు ఒకసారి వస్తున్నాయి, ఎత్తులో ఉన్నా ఇళ్లకు అసలు నీళ్లు రావడం లేదు,ఈ సమస్యని చాలా రోజుల నుండి చాలా సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లాము అని అన్నారు,వినతి పత్రాలు కూడా ఇచ్చాము అయినా సమస్య పరిష్కరించలేరు.జల మండలి అధికారులు ఇప్పటికైనా మా సమస్యలను పరిష్కరించాలని అన్నారు.ఈ ప్రాంతంలో ప్రజలు పొద్దంతా పనులకు వెళ్లే మంచినీళ్లు లేక మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.గేటు వాళ్లు వేసి వాటర్ పైకి వచ్చేలాగా ఏర్పాట్లు చేయాలి రోజు మార్చి రోజు మంచినీళ్లు వచ్చేలాగా ఏర్పాటు చేయాలి.ఈ సమస్యలు వెంటనే పరిష్కరించాలి.మళ్లీ నిర్లక్ష్యం చేసినట్లయితే మల్కాజిగిరి జల మండలి ముందు పెద్ద ఎత్తున స్థానికులు మహిళలతో ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు.చల్లాలీలావతి,రాజ్యలక్ష్మి ,సుజాత,పుణ్యమ్మ,లక్ష్మీ,పద్మావతి, అనూష,అనిత,సీ, లక్ష్మి ,సంధ్య ,పద్మ,వి.లక్ష్మి,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

టీ జే ఏ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ ప్రారంభం

-శుభాకాంక్షలు తెలియజేసిన ఆర్డీవో శ్రీనివాసులు...

హుజూర్ నగర్ నవంబర్ 21 (మనవార్త)

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఇందిరా చౌక్ వద్ద తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ వ్యవస్థాపకులు ఎన్.యు.జే(ఐ) మాజీ జాతీయ అధ్యక్షుడు ఉప్పల లక్ష్మణ్, టిజేఏ రాష్ట్రఅధ్యక్షులు రమణారావు, రాష్ట్రప్రధాన కార్యదర్శి రాజేందర్ నాథ్, టిజేఏ నల్గొండ జిల్లా అధ్యక్షుడు వాసుదేవరావుల ఆదేశాల మేరకు తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ (టీజేఏ) జిల్లా కమిటీ అధ్యక్షుడు షేక్ సైదా ఆధ్వర్యంలో గురువారం ముఖ్య అతిథి హుజూర్ నగర్ ఆర్డివో శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సైదా కమిటీ సభ్యులతో కలిసి ఆర్డీవోను శాలువాతో సత్కరించారు.అనంతరం టీజేఏ జిల్లా కమిటీ అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా జర్నలిస్టులు పనిచేయాలని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రెస్ క్లబ్ లో తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్ర చారి, టీజేఏ జర్నలిస్టులు షేక్ నవాబ్ జాని,నందిగామ నాగేందర్, మహమ్మద్ యాసిన్ బాబా,షేక్ జానిపాషా .షేక్ రహీం మౌలానా, మహమ్మద్ ఖయ్యుమ్, షేక్ నయీమ్, కొత్తపల్లి మధుసూదన్,పెందుర్తి సతీష్, కొమ్ము మహేష్ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులు సైన్స్ పట్ల అభిరుచి పెంపొందించుకోవాలి

నత పాఠశాల హుజూర్‌నగర్

-మండల నోడల్ అధికారి బీరెల్లి శ్రీనివాసరెడ్డి...

హుజూర్ నగర్ నవంబర్ 21 (మన వార్త)

హుజూర్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి ప్రతిభాపాటవ పరీక్షలు జన విజ్ఞాన వేదిక సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల నోడల్ అధికారి బీరెల్లి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. జయవాని దేవి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నలబోలు శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల నోడల్ అధికారి బీరెల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అభిరుచి పెంపొందించుకోవాలని మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని నిరూపితమైనటువంటి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులను కోరారు. అనంతరం జిల్లా స్థాయికి ఎంపిక కాబడినటువంటి పాఠశాలల విద్యార్థులకు మెమెంటోలను మరియు ఈ పరీక్షలో పాల్గొన్నటువంటి విద్యార్థులందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ నీ కలిసిన.మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 21 మన వార్త ప్రతినిధి అంతోని : అల్వాల్ సర్కిల్ పరిధిలోని మూడు డివిజన్ లలో సమస్యల పై స్థానిక ప్రజలు, కార్పొరేటర్ల తో కలిసి కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ ఐ.ఎ.ఎస్. ను, కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని ఏడు కాలనీల డ్రైన్ ఔట్లెట్ సమస్య శ్రీదామ్ కాలనీ,మడికట్ల బస్తీ వరదనీటి సమస్య, అల్వాల్ ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ లైబ్రరీ ఏర్పాటు చేయాలని,మూడు డివిజన్ లలో సంబంధించి ఇదివరకే ఎమ్మెల్యే పంపించిన ప్రతిపాదనలను మంజూరు చేయించాలని,ముఖ్యంగా కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి,సబితా అనిల్ కిషోర్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్,డోలి రమేష్,శరణగిరి, పవన్,ప్రశాంత్ రెడ్డి, సతీష్,సురేష్ తదితరులు ఉన్నారు.

నూతనంగా సుజాతనగర్ బాధ్యతలు చేపట్టిన మాలోత్ రమాదేవి కిఘనంగా సన్మానించి

శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 21 (మన వార్త ప్రతినిధి)

ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన %శ్రీ%,గౌరవనీయులు మాలోత్ రమాదేవి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానం చేసి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియజేసిన %దీ=ూ% పార్టీ సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ సీతంపేట బంజర మాజీ సర్పంచ్ బి ఆర్ఎస్ పార్టీ ఎస్టి సెల్ మండల అధ్యక్షులు గుగూలోత్ నెహ్రు కోపరేటివ్ డైరెక్టర్ గూగులోతు చందర్ నాపార్టీ బిఆర్ఎస్ పార్టీ సీతంపేట బంజారా గ్రామ అధ్యక్షులు గుగూలోత్ భాస్కర్ సిపిఎంపార్టీ మండల నాయకులు భూక్యా శంకర్ గూగుల్ దేవిజా గుగులోత్ వీరు గూగులోత్ మంగణ మాలోత్ శంకర్ గూగులోతు బాలు తదితరులు కలిసి ఘనంగా సన్మానం చేసినారు.

మత్స్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మర్కంటి కనకయ్య ముదిరాజ్

గజ్వేల్ నవంబర్ 21(మన వార్త ప్రతినిధి జీ మురళి)

ప్రపంచ మత్స్య దినోత్సవ సందర్భంగా మత్స్యకారులకు శుభాకాంక్షలు తెలిపిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బిఆర్ఎస్ నాయకుడు, లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్ మర్కంటి కనకయ్య ముదిరాజ్. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో గురువారం నాడు కనకయ్య ముదిరాజ్ మాట్లాడుతూ ప్రపంచ మత్స్య దినోత్సవం నవంబర్ 21న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకోవడం జరుగుతుందని, మత్స్యకారులకు గుర్తింపును అందించడం కోసం, మత్స్య పరిశ్రమలకు ఉజ్వల భవిష్యత్ ఉండాలనే ఆకాంక్షతో ఆరోగ్యకరమైన సముద్ర పర్యావరణ వ్యవస్థల ప్రాముఖ్యతను తెలియపరచడానికి మత్సకార సంఘాలు ఈ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం మత్సకారుల అభివృద్ధి కోసం ఉచితంగా చేప పిల్లలు సరఫరా చేసి వాళ్ళ అభ్యున్నతి కోసం పాటుపడిన ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారుల అభ్యున్నతికి తోడ్పడాలని ఆకాంక్షించారు.

వెంటనే పనులు ప్రారంభించాలని కాంట్రాక్టర్ ను ఆదేశించిన.కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 21 మన వార్త ప్రతినిధి అంతోని : అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని శ్రీనివాస్ నగర్ లో చాలా కాలం క్రితం మంజూరైన రోడ్లను పాత కాంట్రాక్టర్ నెల రోజులుగా పనులు పెండింగ్ ఉంచడంతో.అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి.డిఈ.శాంతి. ఏఈ, అభిషేక్ సంబంధిత అధికారుల తో కొత్త కాంట్రాక్టర్ కు ఈ యొక్క పనిని అప్పగించారు.శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. వెంటనే పనులను ప్రారంభించాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రామారావు, ప్రేమ్,సాజిద్,నరేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,జయపాలన్, పాల్గొన్నారు.

బాల్య వివాహాల పై చట్టరీత్య చర్యలు

BETI BACHAO BETI PADHAO

జహీరాబాద్, నవంబర్ 21 (మన వార్త): బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్య చర్యలు తప్పవని సంగారెడ్డి జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిని లలిత కుమారి అన్నారు. బాలికల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో బేటీ బచావో- బేటీ పడావో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని గురువారం ఝరాసంగంలోని జడ్పీహెచ్ఎస్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె అన్నారు. బాలికలను ఎవరైనా వేధించినా, ఇబ్బందులకు గురి చేసినా 181, 1098 నంబర్లకు ఫోన్ చేయాలన్నారు. కార్య క్రమంలో సీడీపీవో అంజమ్మ, డిఎచ్ఈడబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ యాదగిరి, విశాల, సూపర్ వైజర్లు అనితా కుమారి, ప్రధానోపాధ్యాయులు దామోదర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భావి భారత పౌరుల భవిష్యత్తుతో చెలగాటం ఆడవద్దు

-బిఆర్ఎస్ నేత రాపోలు నవీన్ కుమార్ విజ్ఞప్తి..

హుజూర్ నగర్ నవంబర్ 21 (మనవార్త)

హుజూర్ నగర్ నియోజకవర్గం నేరేడుచర్లలో సందర్శనకు వచ్చిన జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబుకు వినతిపత్రం ఇచ్చిన రాపోలు నవీన్ కుమార్ బి ఆర్ఎస్ నాయకులు నవీన్ కుమార్ మాట్లాడుతూ.రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలో, సాంఘిక సంక్షేమ హాస్టల్ల లోనూ కలుషిత ఆహారాన్ని భుజించడం వల్ల వందల సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురవుతున్నారని సంక్షేమ హాస్టల్ల నిర్వహణలో ప్రభుత్వానికి ఎందుకు అంత అలసత్వమని ఆయన ప్రశ్నించారు. గత సంవత్సర కాలంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటిఎన్నో సంఘటనలు జరిగాయని, ప్రభుత్వం విచారణకు ఆదేశించి చేతులు దులుపుకుంటుందని అందువల్ల ఇలాంటి సంఘటనలు మళ్ళీ మళ్ళీ పునరావృతం అవుతున్నాయని దీనికి ఎక్కడో ఒక దగ్గర చెక్ పెట్టకపోతే విద్యార్థుల భవిష్యత్తు అంధకారం అవుతుందని పిల్లలపై ఎంతో ఆశలు పెంచుకొని తల్లిదండ్రులు తమ పిల్లలను గురుకుల పాఠశాలల్లోనూ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లలోనూ చేర్పిస్తున్నారని, కాబట్టి తల్లిదండ్రులను నమ్మకం వమ్ము కాకుండా ఉండాలంటే ప్రభుత్వం అన్ని గురుకుల మరియు ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ల కు ప్రత్యేక అధికారులను నియమించి నిరంతరం పర్యవేక్షణలో ఉంచాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరిగితే అందుకు సంబంధించిన ఉద్యోగులను బర్తరఫ్ చేయాలని ఆయన తన వినతి పత్రంలో డిమాండ్ చేశారు.

పోరాటం లో కాదు ఆదుకోవడంలో కూడా ముందుంటా

-మాల మహానాడు నాయకులు..

హుజూర్ నగర్ నవంబర్ 21(మన వార్త)

హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధి గోవిందపురంలో నిర్మాణంలో ఉన్న గోవిందాపురం బ్రిడ్జి వద్ద కాలుజారి ప్రమాదానికి గురై తుంటిలో కాలు విరిగిన రుంజ రాములు కి మాల మహానాడు నాయకులు 25 కేజీల బియ్యం అందజేశారు అదేవిధంగా అనారోగ్యంతో మృతి చెందిన జెట్టి వెంకటేశ్వర్లు కుటుంబానికి 25 కేజీల బియ్యాన్ని అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ దగ్గుపాటి బాబురావు,ఈ ప్రపంచంలో మనిషి యొక్క అవసరాలను తీర్చేది తోటి మనసే అని అటువంటి మనిషి ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడం తోటి మనిషిగా మన కర్తవ్యం ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని ఆనాడు మహనీయులు చెప్పిన బాటలు మనందరం నడవాలని మనం చేసే సహాయం చిన్నదైన పెద్దదైన తోటి మనిషికి మనోధైర్యాన్ని ఆదరణ కలిగిస్తుందని కదలని మెదలని బండరాయిలా కాకుండా మనిషి నీడనిచ్చే చెట్టులా ఉపయోగపడాలని పదిమందికి ఆదర్శంగా నిలవాలనివారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, నాయకులు యువకులు పాల్గొన్నారు, పోతుల జ్ఞానయ్య, గొట్టుముక్కల రాములు, దాసరి పున్నయ్య,బొల్లెద్దు అరుణ్, గొబ్బె రాము, ఇట్టి మల్ల వినోద్ కోల్లపూడి ప్రవీణ్,మాడుగుల దశరథ్,పాశం నరసింహారావు,పాశం, కోటమ్మ,కందుల వెంకటేశ్వర్లు, ప్రసంగి బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

క్రిష్టిపాటి అంజిరెడ్డిని పరామర్శించిన బిజెపి పార్టీ ఇన్చార్జి శానంపూడి సైదిరెడ్డి

హుజూర్ నగర్ నవంబర్ 21 (మన వార్త) హుజూర్ నగర్ నియోజకవర్గం పాలకిడు మండలం గుడుగుంట్లపాలెం మాజీ సర్పంచ్ , బి.ఆర్.యస్ పార్టీ మండల అధ్యక్షులు కిష్టపాటి అంజిరెడ్డి తల్లి శ్రీమతి కామేశ్వరమ్మ ఇటీవల మృతి చెందటంతో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి , వారి కుటుంబాన్ని పరామర్శించిన హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే , బీజేపీ పార్టీ నల్గొండ నియోజకవర్గ ఇంచార్జ్ శానంపూడి సైదిరెడ్డి బీజేపీ నాయకులు చింతకుంట్ల సోమిరెడ్డి పసుపులేటి సైదులు వీరారెడ్డి, మల్లారెడ్డి జగతయ్య, నరి నాయక్ హిందూజా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి హత్య

జహీరాబాద్, నవంబర్ 21 (మన వార్త): గుర్తు తెలియని వ్యక్తి హత్య జరిగినట్లు జహీరాబాద్ పోలీసు అధికారులు గుర్తించారు. జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రం ఈద్గా వెనుక భాగం మైదానంలో ఓ వ్యక్తిని పెద్ద బండ రాయితో కొట్టి దారుణ హత్య చేసినట్లు ప్రాథమిక విచారణలోతెలిసినట్లు తెలిసింది. మృతదేహాన్ని గుర్తించిన వారు జహీరాబాద్ ఎస్ఐ ఫోన్ నంబర్ 8712656763, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఫోన్ నంబర్ 8712656731 లను సంప్రదించాలని జహీరాబాద్ పోలీసు అధికారులు తెలిపారు.

మొలంగూర్ లో ముదిరాజ్ మహాసభ వేడుకలు

-జెండా ఆవిష్కరణ...

శంకరపట్నం: నవంబర్ 21(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)

శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో గురువారం ముదిరాజ్ మహాసభ వేడుకలు జరిగాయి.ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు గూళ్ల పాపయ్య ఆధ్వర్యంలో ముదిరాజ్ మహాసభ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముదిరాజ్ జెండాతో మత్స్యకారుల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకొచ్చిన సంఘం ముదిరాజ్ మహాసభ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో 50 లక్షల మంది ముదిరాజ్ లు ఉన్నప్పటికీ విద్యా, ఉద్యోగ, రాజకీయంగా, ఆర్థికంగా ఇప్పటికీ వెనుకబడి ఉన్నారని ముదిరాజ్ ల సమస్యల పరిష్కారానికి అందరూ ఐక్యమత్యంగా ఉండి పోరాటం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సంఘం నాయకులు,ముదిరాజ్ మహాసభ సంఘం నాయకులు పాల్గొన్నారు.

వరి కొయ్యకాలు కాల్చవద్దు..

-రైతుకు అవగాహన కల్పించిన ఏవో..

శంకరపట్నం:నవంబర్ 21(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)

వరి కొయ్యకాలు కాల్చవద్దని వ్యవసాయ అధికారి వెంకటేష్ అన్నారు.శంకరపట్నం మండలం చింతగుట్ట గ్రామానికి చెందిన చంద్రయ్య అనే రైతు వరి కొయ్యకాలు ను కాలుస్తుండగా సమాచారం అందుకున్న ఏవో వెంకటేష్ వెళ్లి పరిశీలించి మంటలను ఆర్పి వేయించి రైతుకు అవగాహన కల్పించారు.వరి కొయ్యకాలును కాల్చడం వలన జరిగే నష్టాలను రైతుకు వివరించారు.ఎకరానికి 50 కేజీల ఎస్ఎస్ పీ, మరియు10 కిలోల యూరియా వేసుకొని నీటి తడి ఇచ్చి రోటవేటర్ తో కలియదున్నుకోవాలని నేల సారవంతం అవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ, రైతులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన రామచంద్రం

గజ్వేల్ నవంబర్ 21(మన వార్త ప్రతినిధి జీ మురళి)

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం అనాజీపూర్ గ్రామానికి బాల పోశయ్యకు 20,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మెదక్ ఎంపీ రఘునందన్ రావు కృషితో వచ్చిన చెక్కును సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి గజ్వేల్ రామచంద్రం ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ఏ ఆపద వచ్చినా నేనున్నాను అంటూ స్పందించే రఘునందన్ రావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు హరికృష్ణ గౌడ్ పాల్గొన్నారు.

రిజర్వేషన్లతోనే బీసీలకు న్యాయం

హనుమకొండ నవంబర్21(మనవార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్): స్థానిక సంస్థలలో బీసీల రిజర్వేషన్లను 23 శాతం నుండి 42 శాతానికి పెంచడానికి ఉన్న మార్గాలను నివేదిక రూపంలో బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు డెడికేటెడ్ బీసీ కమిషన్ చైర్మన్ భూసాని వెంకటేశ్వరరావుకి అందజేశారు. హనుమకొండ ఐడిఓసి లో జరిగిన డెడికేటెడ్ బీసీ కమిషన్ బహిరంగ విచారణలో పాల్గొని డాక్టర్ శేషు మాట్లాడుతూ తమిళనాడులో బీసీల వర్గీకరణ ద్వారా బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన విధంగా అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఎంబీసీల, సంచారజాతుల రాజకీయ వెనుకబాటు తనం ఆధారంగా స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి అవకాశాలు ఉన్నాయని అభిప్రాయబడినారు. స్థానిక సంస్థలలో బీసీలకు ఇచ్చే రిజర్వేషన్లను వర్గీకరించకపోవడం వలన దశాబ్దాలుగా బీసీలలోని మెజార్టీ కులాలకు రాజకీయ అవకాశాలు దకటం లేదనే విషయాన్ని కమిషన్ దృష్టికి తీసుకెళ్లినారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి ప్రభుత్వం న్యాయ నిపుణులతో బిల్లును తయారుచేసి కేంద్రానికి పంపాలని అభిప్రాయపడినారు. కార్యక్రమంలో బిసి నాయకులు దారబోయిన సతీష్, ఎర్రబొజ్జు రమేష్ పాల్గొన్నారు

కైతలాపూర్ గ్రామ ప్రజల సమస్యలకు స్పందించిన మాధవరం కృష్ణారావు ఎమ్మెల్యే

కూకట్పల్లి, నవంబర్ 21 (మన వార్త ప్రతినిధి రమేష్) కూకట్పల్లి నియోజకవర్గం పరిధి బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కైతలాపూర్ గ్రామము చుట్టూ హౌసింగ్ బోర్డు వారు కంచె వేస్తున్న విషయాన్ని స్థానికులు ఆందోళన చెందుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుక వచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మాజీ కార్పొరేటర్ శ్రీ బాబురావుతో కలిసి విచ్చేసి హౌసింగ్ బోర్డు అధికారులతో మాట్లాడి కైతాలాపూర్ సమస్య పరిష్కరించి స్థానికంగా ఉన్న ఆలయం కావలసిన స్థలం సమస్య పరిష్కరించే వరకు కంచె వేసే పనులు నిలిపివేయాలని కోరారు. కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాదయ్య గౌడ్, సంతోష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప సేవలో కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత

కుత్బుల్లాపూర్,నవంబర్,21,(మన వార్త)

127 - రంగారెడ్డి నగర్ డివిజన్ ఏపిహెచ్ బి కాలనీలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ హరిహరసుతుడు అయ్యప్పను కొలవడం ద్వారా ఆపదలు తొలగి మానసిక ప్రశాంత, అష్టైశ్వర్యాలు చేకూరుతాయన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, దేవాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు ఆంజనేయులు, కృష్ణంరాజు, మువ్వా శ్రీనివాస్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు ఎర్వ సాయి కిరణ్, సంక్షేమ సంఘం సభ్యులు రామచంద్రరావు, ధనుంజయ్ రావు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్,నవంబర్,21,(మన వార్త)

కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో ఇంజనీరింగ్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గాజులరామారం సర్కిల్ పరిధిలోని వివిధ కాలనీలలో నిర్మాణ దశలో, పెండింగ్ లో ఉన్న పనులపై ఆరా తీశారు.అనంతరం ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ గాజులరామారం సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్ల లో పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, డిఈ శిరీష, ఏఈలు కళ్యాణ్, తిరుపతి ఇంజనీరింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పై విమర్శలు చేయడం సిగ్గుచేటు

గజ్వేల్ నవంబర్ 21(మన వార్త ప్రతినిధి జీ మురళి)

బిజెపి రాష్ట్ర నాయకులు ధరమ్ గురువా రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 8 లక్షల కోట్ల రూపాయలు మహారాష్ట్ర బడ్జెట్ను కేటాయించడం జరిగింది ఇది డబుల్ ఇంజన్ సర్కార్ ఉంది కాబట్టి సాధ్యమైంది గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టిపోతే రేవంత్ రెడ్డి ఆర్గారంటీల పేరుతో రాష్ట్రాన్ని పని చేస్తున్నాడు మహారాష్ట్ర ఎన్నికల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజెపిపై చేస్తున్న ఆరోపణలు ఖండిస్తున్నాం తెలంగాణలో ఏవైతే మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మహారాష్ట్రలో కూడా అదే మోసపూరిత హామీలు అసాధ్యపు హామీలు ఇస్తుంది మహారాష్ట్ర, రాష్ట్రాల ప్రజలు పసిగట్టారు మళ్లీ తిరిగి బిజెపికి పట్టం కట్టడానికి ప్రజలు డిసైడ్ అయ్యారు జార?ండ్ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ అవినీతి బట్టబయలు కావడం జరిగింది కావున అక్కడి ప్రజలు బిజెపికి సిద్ధంగా ఉన్నారు తెలంగాణ ఉద్యమంలో ఉద్యమ ద్రోహిగా ఉన్న రేవంత్ రెడ్డి ఈనాడు ఉద్యమంలో తెలంగాణ పోరుయాత్రతో ఉద్యమాన్ని ముందుకు నడిపిన కిషన్ రెడ్డి గారి మీద అవాక్కులు పేల్చడం రేవంత్ రెడ్డి గారికి తగ్గదు తెలంగాణ ఉద్యమంలో 1200 మంది అమరులు త్యాగాలు చేసినప్పుడు నువ్వు ఎక్కడ ఉన్నావు ఆంధ్ర నాయకుల పంచన ఉంది నువ్వు కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి గారిని విమర్శించడం సిగ్గుచేటు రాష్ట్ర ప్రజల చేతిలో విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ పార్టీకి ఇకనుంచి అన్ని ఓటమిలే తెలంగాణలో ఏ ఎన్నిక జరిగిన భారతీయ జనతా పార్టీని అక్కున చేర్చుకోవడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలియజేస్తున్నాం.. ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కూడిక్యాల రాములు, బిజెపి గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి యాదవ్, బిజెపి గజ్వేల్ పట్టణ ఉపాధ్యక్షులు మద్దురి నరసింహ ముదిరాజ్, చెప్యాల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా భూపతి సంతోష్ ఎన్నిక

జమ్మికుంట, నవంబర్ 21(మన వార్త): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా భూపతి సంతోష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి, కార్యదర్శి కుడుతాడి బాబురావు ల ఆధ్వర్యంలో ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రానున్న రోజులలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, యూనియన్ అభివృద్ధికి సహకరిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తిరుపతి,కార్యదర్శి బాపురావు, ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య, వెంకట్రాజ్యం, సహాయ కార్యదర్శి దొడ్డే రాజేంద్రప్రసాద్, సౌడమల్ల యోహాన్,ఏబుషి సంపత్, ఖాజా ఖాన్ మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి నష్ట పరిహారం అందజేత

ఇల్లంతకుంట నవంబర్: 21 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామానికి చెందిన బోడిగే కిరణ్ గత నెలలో కారు ప్రమాదంలో మల్లారం గ్రామంలో మరణించాడు.వారి కుటుంబనికి ఇద్దరు చిన్నారులు అడబిడ్డల భవిష్యత్ గురించి.మాజీ ఎంపీటీసీ కాత సుమలత-మల్లేశం.పోతూగంటి రవి.గూడ బాబు.గౌడ సంగం పెద్దలు.కారు యాజమాన్యం తో మాట్లాడి.3,మూడు లక్షల రూపాయలు.నష్ట పరిహారం ఇప్పించడం జరిగింది.ఆ డబ్బులను గురువారం రోజున బెజ్జంకి పోస్ట్ ఆఫీసులో పిల్లల పేరు మీద మైనార్టీ తిరేవరకు ఫిక్స్ డిపాజిట్ చెయ్యడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గౌడ్ సంగం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్

గంభీరావుపేట నవంబర్ 21 మన వార్త ప్రతినిధి గంభీరావుపేట మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) కేజీ టు పీజీ ప్రాంగణంలో జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహించడం జరిగింది. ఇట్టి మండల స్థాయి పరీక్షలో ప్రైవేట్ పాఠశాల విభాగం నుండి ఆక్స్ఫర్డ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, జిల్లా స్థాయికి ఎన్నిక కావడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రంతోపాటు బహుమతులను ప్రదానం చేయడం జరిగింది.

ఎల్లాపూర్ గ్రామంలో సిపిఐ పార్టీ కార్యాలయానికి భూమి పూజ

హసన్ పర్తి నవంబర్21(మనవార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్): హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం 65 డివిజన్ ఎల్లాపూర్ లో భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫీస్ కార్యాలయానికి తెలంగాణ రాష్ట్ర భారత కమ్యూనిస్టు పార్టీ సహాయ కార్యదర్శి తక్కల్లపెల్లి శ్రీనివాసరావు, హనుమకొండ జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లాపూర్ గ్రామంలో కబ్జాకు గురైనటువంటి అంగడి భూమిని, కలిగిరి బంగ్లా, చేపల కేంద్రాలను ప్రభుత్వం చొరవ తీసుకొని భూకబ్జాదారుల నుండి కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేదునూరి రాజమౌళి అధ్యక్షోపన్యాసము చేస్తూ భారతదేశంలో సిపిఐ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు డిసెంబర్ 26కు పూర్తి చేసుకుంటుందని, జాతీయ ప్రజాతంత్ర విప్లవం లక్ష్యంగా, సోషలిజం ధ్యేయంగా, సామాజిక న్యాయం, లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని, దున్నేవాడికి భూమి దక్కాలని భూమిలేని నిరుపేదలకు భూమి పంచాలని పోరాడి లక్షల ఎకరాల భూములను, వేలాది గ్రామాల ను విముక్తి చేసిన చరిత్ర సిపిఐ ఘనతని అన్నారు. వామపక్ష ఐక్యత పోరాటాలను ఉధృతం చేస్తూ లౌకిక ప్రజాస్వామిక శక్తుల్ని ఏకం చేస్తూ ఇండియా కూటమి ద్వారా ప్రజాస్వామ్య పోరాటాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు, కర్రే బిక్షపతి, నేదునూరి జ్యోతి, నేదునూరి రాజమౌళి, అదిరి శ్రీనివాస్, మోతే లింగారెడ్డి, మెట్టు శ్యాంసుందర్ రెడ్డి, మద్దెల ఎల్లేష్, మునిగాల బిక్షపతి, మాలోపు శంకర్ నాయక్, కర్రే లక్ష్మణ్, దోమ రాకేష్, రేనుకుంట్ల దుర్గాప్రసాద్ మధున జ్యోతి, సాంబరాజు యాదవ్ బుచ్చిరెడ్డి సుధాకర్ వెంకటేశ్వర్లు మాజీ సర్పంక్ రామకృష్ణారెడ్డి నేదునూరి సాంబయ్య షేక్ బాబ్ కొత్తగట్టు శ్యాంసుందర్, ఎర్ర శ్యాంసుందర్, ఎర్ర సదానందం గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలలో స్పెషల్ క్యాంపైన్ డెస్ ను సద్వినియోగం చేసుకోవాలి

-తహసిల్దార్ రమేష్ బాబు...

జమ్మికుంట, నవంబర్ 21(మన వార్త ప్రతినిధి): ఓటర్ జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులు, సవరణలపై ఈ నెల 23, 24న పోలింగ్ కేంద్రాలలో స్పెషల్ క్యాంపైన్ డేస్ నిర్వహిస్తున్నట్లు జమ్మికుంట తాసిల్దార్ రమేష్ బాబు తెలిపారు. భారత ఎన్నికల సంఘం వారి ఆదేశాల మేరకు ప్రత్యేక సంక్షిప్త సవరణ 2025లో భాగంగా 1 జనవరి 2025 నాటికి ఓటరుగా అర్హత పొందడానికి (18) నిండిన వారిని కొత్త ఓటర్లుగా నమోదు చేయుటకు మరియు ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులు, సవరణలకు ఎన్నికల సంఘం వారి ఫారం 6, 7, 8 క్లైములు దరఖాస్తు చేయుటకు గాను ఈనెల 23, 24 తేదీలలో పోలింకేంద్రాలలో స్పెషల్ క్యాంపెయిన్ డేస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ%శీ% జమ్మికుంట మండలంలోని అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 23,24 ఈ రెండు రోజులు పోలింగ్ కేంద్రాల వద్ద బీ ఎల్ ఓ లు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో వుంటారని తెలిపారు. 2025 జనవరి 1 నాటికి ఓటరుగా అర్హత పొందడానికి (18) నిండిన వారిని కొత్త ఓటర్లుగా నమోదు చేయుటకు ఫారం 6 క్లెయిమ్ స్వీకరించుట ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులు, సవరణలు చేయుట పిడబ్ల్యుడి ఓటర్లను గుర్తించుట, వీఐపీ ఓటర్లను గుర్తించుట ఓటర్ల జాబితాను సిద్ధం చేస్తారు. వేరే చోట నివాసము వుండి మరో చోట ఓటు నమోదు కలిగి ఉన్నవారు కచ్చితంగా వారి వివరాలు సరి చేసుకోవాలని సూచించారు. విచారణలో తప్పు అని తేలితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మంచిర్యాల లో 300 కోట్లతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం

-రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లక్షెట్టిపే..

మన వార్త రిపోర్టర్ మధు చారి

మంచిర్యాల జిల్లా కేంద్రంలో మంచిర్యాల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఘట్టమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తాలో 300 కోట్ల రూపాయల నిధులతో మంజూరైన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణానికి రాష్ట్ర ఐ.టి., పరిశ్రమలు, శాసనసభ వ్యవహరాలు, ఎలక్ట్రానిక్స్ %ఁ% కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి. ఎం.డి. హేమంత్ బొర్కడే, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ సాగర్ రావు, తెలంగాణ మినిమమ్ వేజెస్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎం.డి. సులేమాన్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ ప్రాంతంలో మంచిర్యాల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తామని, ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు మంచి ఆలోచన అని,పరిశ్రమల శాఖ మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం సంవత్సర కాలంలో అనేక రంగాలలో అభివృద్ధి సాధించిందని, ఈ క్రమంలో ఈ నెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని తెలిపారు. మంచిర్యాలలో ఏర్పాటు చేస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా 7 నియోజకవర్గాలు, మహారాష్ట్ర, చత్తీస్ ఘడ్, ఇతర రాష్ట్రాల నుండి వైద్య సేవల నిమిత్తం వచ్చే ప్రజలకు అందుబాటులో అన్ని సేవలను అందించడం జరుగుతుందని, ప్రజలకు భారం కాకుండాఉచితంగా సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధికప్రాధాన్యతని ఇస్తుందని, ప్రజలకు మరింత వేగవంతమైన సేవలు అందించేందుకు వైద్యులు, సిబ్బంది నియామకానికిచర్యలు తీసు.

అక్రమాలు నిర్మాణాలు తొలగించాలని కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన

-సిపిఐ నాయకులు..

నిజాంపేట్, నవంబర్ 21(వార్త ప్రతినిధి రాజు)

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అక్రమ నిర్మాణాలను, అక్రమంగా రోడ్డు అక్రమనలను ఆపాలని కోరుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎండీ.షాబీర్అలీ కి సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం పత్రం ఇవ్వడం జరిగింది. దీనిపై సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎక్కడ చుసిన అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. జిం2 పర్మిషన్ తీసుకొని జిం4, జిం5 బహుళ అంతస్థులు కడుతున్నారు అని అన్నారు. నిజాంపేట్ సర్వే నంబర్ 90,94 కూడా ఇలాంటి నిర్మాణాలు అనేకం జరిగాయి అని అప్పుడు టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ రావు వీటీ పై దృష్టిలో పెట్టకుండా ఆ అధికారం మా చేతుల్లో లేదు అని చేత్తులు ఏతేశారు అని గుర్తు చేశారు. ఇప్పుడు అదే ఆదునుగా అక్కడి బిల్డర్లు రోడ్డును కూడా వదలకుండా రోడ్డును ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు అని అన్నారు. అలాగే ఇక్కడ నిజాంపేట్లో కబ్జాలకు ప్రధాన కారణం సర్వే నెంబర్లో స్థలం, అంటే పొజిషన్ ఒకటి వుంటాది, పత్రాలు అంటే డాక్యుమెంట్స్ ఒకటి ఉంటాయి . ఆ రెండు కలిపి కబ్జాలు చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాల ప్రక్కన ప్రవేటు స్థలం ఉంటుంది. ఆ సర్వే నెంబర్ వేసి కబ్జా దర్జాగా చేస్తున్నారు. దీని పై హడ్రా దృష్టిలో వుంది అని అన్నారు. అలాగే ప్రగతి నగర్ సాయి కీర్తి లేఔట్ అనుకోని వున్నా రోడ్డును పూర్తిగా ఆక్రమించి అక్రమ నిర్మాణం కొనసాగిస్తున్నారు. పై వాటి పై మున్సిపల్ అధికారులకు పిర్యాదు చేస్తే గతంలో వచ్చి కూల్చివేశారు. ఇప్పుడు ఏ కమిషనర్, అధికారులు స్థిరంగా లేకపోవడంతో కబ్జాదారులు ఇదే ఆదునుగా కబ్జాలకు పాల్పడుతున్నారు. కనుక వీటిని వెంటనే తొలిగించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ప్రతిగటిస్తాము అని హేచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు ఆశీ యాదయ్య, చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

తెలంగాణ రైతు సంఘం
(AIKS అనుబంధం)
సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్
CITU
నాగర్‌కర్నూల్ జిల్లా కమిటి

నవంబర్ 21 మన వార్త ప్రతినిధి

సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల పిలుపు కేంద్ర ప్రభుత్వం భారతదేశ రైతాంగానికి రాతపూర్వకంగా రాసి ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు చిలుక బాల్ రెడ్డి డిమాండ్ చేశారు బుధవారం రోజు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో రైతు కార్మిక వ్యవసాయ కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సి బాల్ రెడ్డి మాట్లాడుతూ సంయుక్త కిసాన్ మోర్చా ట్రేడ్ యూనియన్ వ్యవసాయ కార్మిక సంఘాలు కేంద్రంలోని బిజెపి ప్రజా రైతు కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని నవంబర్ 25 వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు 26వ తేదీన జిల్లా కేంద్రంలో మండల కేంద్రాలలో సభలు సమావేశాలు ర్యాలీలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు దేశంలోని రైతులు పండించిన అన్ని రకాల పంటలకు 50% కలిపి మద్దతు ధర ప్రకటించి చట్టబద్ధ కొనుగోలు హామీ ఇవ్వాలని దేశవ్యాప్తంగా రైతాంగానికి ఉన్నటువంటి పంట రుణాలను మాఫీ చేయాలని భూసేకరణ 2013 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్రంలో రైతాంగానికి రైతు భరోసా వానాకాలం యాసంగి పంటలకు వెంటనే ఇవ్వాలని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పంటలకు బోనస్ ఇవ్వాలని కౌలు రైతులను గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు వారికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దుచేసి కాంట్రాక్టు విధానాన్ని నిషేధించాలని కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని రక్షణ, రైల్వే, ఆరోగ్యం, విద్య ,విద్యుత్తు ను ప్రైవేటీకరించ వద్దని గృహాలకు ఇచ్చే ఉచిత విద్యుత్తు 300 యూనిట్ల వరకు ఉచితంగా ఇవ్వాలని స్మార్ట్ మీటర్లను పెట్టవద్దని ఆయన కోరారు గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు అమలు చేయాలని రోజు వేతనం 600 ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పెండింగ్ బకాయిలు చెల్లించాలని గ్రామీణ ఉపాధి పథకాన్ని పట్టణ ప్రాంతాలకు కూడా విస్తరించాలని వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని ఆయన కేంద్రాన్ని కోరారు దేశవ్యాప్తంగా అధిక ధరలు తగ్గించాలని ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలని మతాల మధ్యన విభజన ఆపి రాజ్యాంగంలో పొందుపరచుకున్న లౌకిక సంప్రదాయాలను కాపాడాలని దళితులు, గిరిజనులు, మహిళలు, చిన్నపిల్లలపై, మైనార్టీలపై జరుగుతున్న దాడులను హత్యలను అత్యాచారాలను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు రాష్ట్ర కమిటీ సభ్యులు జి లక్ష్మణ్ జిల్లా సహాయ కార్యదర్శి నాగరాజు సిఐటియు జిల్లా నాయకులు డి ఈశ్వర్ జి అశోక్ దశరథం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల జనాభా ఆధారంగా రాజకీయ ఉద్యోగ వాటా అమలు చేసినప్పుడే బీసీలకు సామాజిక న్యాయం జరుగుతుంది

హసన్ పర్తి నవంబర్21(మనవార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్): గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో భూసాని వెంకటేశ్వర రావుచైర్మన్ తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేటెడ్ కమిషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలలో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల గుర్తింపు పేర్కొనే అంశంపై ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో బహిరంగ విచారణ లో హాజరైన తెలంగాణ రాష్ట్ర బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు వీరబోయిన తిరుపతి తెలంగాణ బీసీ డెడికేటెడ్ కమిషన్ దృష్టి కి తెలంగాణ రాష్ట్ర బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర సభ్యులు వీరబోయిన తిరుపతి మాట్లాడుతూ బీసీల జనాభా ఎక్కువ ఆ జనాభాకు తగ్గ రాజకీయ వాటా అమలు కావడం లేదు,బీసీ బిడ్డలకు రాజకీయంగా ఉద్యోగపరంగా తీవ్ర అన్యాయం జరుగుతుందని,బీసీల ఆర్థిక రాజకీయ సామాజిక దృక్పథం ఆధారంగా బీసీ లో ఏ బి సి డి లో ఎవరిని ఎక్కడ ఉంచాలో దాని పరంగా నిర్ణయం చేయాలని, అదేవిధంగా బిసి–డి, బీసీ–బి లో ఎక్కువ కులాలు ఉన్నాయి జనాభా ఎక్కువ ఉన్నారు వారి జనాభాకు తగ్గ వాటా దక్కడం లేదు ఓవరాల్ గా బీసీ లందరికీ అన్యాయం జరుగుతుంది. ఆటు దేశాభివృద్ధిలో గాని ,ఇటు రాష్ట్ర అభివృద్ధిలో గాని ఎక్కువ జనాభా ఉన్న బీసీల భాగస్వామ్యం ఉందని , అలాంటి బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ,జనాభా ప్రాతిపదికన ప్రతి వాటా బీసీలకు దక్కాలని వీరబోయిన తిరుపతి ,తెలంగాణ బీసీ డిడికెటెడ్ కమిషన్ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ భూసాని వెంకటేశ్వరరావు నుకోరారు, ఈ న్యాయబద్ధమైన డిమాండ్ ను సామాజిక కోణంలో తెలంగాణ డెడికెటెడ్ కమిషన్ తక్షణమే ఈ ప్రతిపాదన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అమలు చేసే విధంగా ముందుకు వెళ్లాలని కోరారు.

మైసిగండి మైసమ్మ దేవాలయం అభివృద్ధికి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

నవంబర్ 21 మన వార్త ప్రతినిధి

నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవిమై సిగండి పుణ్యక్షేత్రం దర్శించుకున్న ఎంపీ. డాక్టర్ మల్లు రవి. ఎన్నో ఏళ్లుగా మైసిగండి మైసమ్మ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నాను అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సహితం స్వర్గీయ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేవస్థానం ఫౌండర్ ట్రస్టీ చైర్మయిన్ పంతునాయక్ వినతి మేరకు మైసిగండి మైసమ్మ దేవస్తానం శివాలయం రామాలయం దేవస్థానాలు అభివృద్ధి చేశామన్నారు.రాబోవు రోజుల్లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి శ్రీశైలం, తిరుపతి రోడ్ కు ఉన్న ఈ దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు దేవాలయ ఫౌండర్ ట్రస్టీ శిరోలి పంతు నాయక్ దేవస్థానం సిబ్బంది టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు దేవస్థానం అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి నిధులు మంజూరి కోసం ఇచ్చిన వినతికి ఎంపీ మల్లు రవి సానుకూలంగా స్పందించి నేను ఎమ్మెల్యే. ముఖ్యమంత్రి తో మాట్లాడి నిధులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, దేవస్థానం ఫౌండర్ ట్రస్టీ శిరోలి పంతునాయక్.

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం సంక్షేమానికి కృషి చేస్తా

గంభీరావుపేట నవంబర్ 21 మన వార్త ప్రతినిధి

రాష్ట్ర పద్మశాలి సంఘం జాయింట్ సెక్రటరీ యెల్లె బాలకృష్ణ. తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం సంయుక్త కార్యదర్శి గా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కు చెందిన యెల్లె బాలకృష్ణ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ నియామక పత్రాన్ని అందచేశారు. బాలకృష్ణ ప్రస్తుతం గంభీరావుపేట మండల పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గా కొనసాగుతున్నారు. మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన పలు కార్యక్రమంలలో చురుకుగా పాల్గొని అభివృద్ధి కి పాటుపడ్డారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ లో సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా ఉంటూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారు.ఈ రోజు విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ,ప్రభుత్వ సంక్షేమ పథకాలను పద్మశాలి భాంధవులకు అందే విధంగా వారి సంక్షేమానికి తొడ్పడతానని బాలకృష్ణ అన్నారు. తన నియామకానికి కృషి చేసి, సహాయ, సహకారాలు అందచేసిన రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ గారికి, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గాజుల బాలయ్య గారికి హృదయ పూర్వక ధన్యవాదములు బాలకృష్ణ తెలిపారు.

టీజీ యు ఈ ఈ యు టి యు డివిజన్ మహాసభను జయప్రదం చేయండి

గజ్వేల్ నవంబర్ 21, (మన వార్త ప్రతినిధి జీ మురళి)
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ సెక్షన్ కమిటీ సమావేశం కుంట కిషన్ అధ్యక్షతన సింగాటం సబ్ స్టేషన్ లో జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గుంటిపల్లి సధాకర్ హాజరై మాట్లాడుతూ తేదీ -24 నాడు డివిజన్ మహాసభ గజ్వేల్ లో జరగబోతున్నాది దినికి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్తులో వాటి పరిష్కారానికి కృషి చేయాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా జాయింట్ సెక్రెటరీ యాదగిరి యాదవ్ డివిజన్ నాయకులు బండ్ల శ్రీనివాస్, రంగు మహేష్ తదితరులు పాల్గొన్నారు అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ప్రజ్ఞాపూర్ నూతన సెక్షన్ కమిటీ,అధ్యక్షులు కుమార్ ,ప్రధాన కార్యదర్శి,%వీణ%. సాజిద్ పాషా,కోశాధికారి ఎల్లం,ఉపాధ్యక్షులు ,కంచె రాజు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ,రవి ,సహాయ కార్యదర్శి,మోహన్.

దండేపల్లి లో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

లక్షెట్టిపేట (మన వార్త రిపోర్టర్ మధు చారి)
తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం 21వ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా నలుమూలలా, ప్రతి గ్రామంలో పండుగగా ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ముదిరాజ్ లు ముదిరాజ్ జెండాను ఆవిష్కరించి, మిఠాయిలు పంచిపెట్టి, వేడుకలు నిర్వహించారు. జిల్లాలోని దండేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకలకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు గరిగంటి కొమురయ్య ముదిరాజ్, జిల్లా యువజన అధ్యక్షుడు గరిగే సుమన్ ముదిరాజ్ లు ముఖ్య అతిథులుగా హాజరై, ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ముదిరాజ్ లను బిసి-డి నుండి బిసి-ఏ లోకి మారుస్తామని హామీ ఇచ్చి, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలని కోరారు. ముదిరాజ్ లు ఆత్మాభిమానంతో బతకాలి తప్ప, బానిసలుగా బతకరాదని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజ్యాంగబద్ధంగా ముదిరాజ్ లు పదవులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహాసభ రాష్ట్ర కార్యదర్శి తండబోయిన శ్రీకాంత్, నాయకుడు కంకణాల సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు మేకల తిరుపతి, ముదిరాజ్ కుల బాంధవులు పాల్గొన్నారు.

పత్తికి మద్దతు ధర 6800 పలికింది..

జమ్మికుంట, నవంబర్ 21(మన వార్త):
పత్తికి 6800 రూపాయల గరిష్ట ధర పలికింది.జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డుకు గురువారం రైతులు 36 వాహనాలలో 340 క్వింటల విడి పత్తిని విక్రయానికి తీసుకొనిరాగా విడిపత్తి క్వింటాలుకు అత్యధిక ధర 6,800 రూపాయలు పలికింది. కనిష్ట ధర 6,400 పలికింది. బస్తాల పత్తి పది మంది రైతులు పదిహేడు క్వింటాలు తీసుకొని రాగా పత్తికి గరిష్ట ధర 6500 పలికింది. కనిష్ట ధర 6000 రూపాయలకు వ్యాపారస్తులకు కొనుగోలు చేశారు.

బండి చార్జింగ్ తో ఇల్లు దగ్ధం

జగిత్యాల,నవంబర్ 21 (మన వార్త ప్రతినిధి సాకేత)
జగిత్యాల రూరల్ మండలం బాలపల్లి గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఎలక్ట్రికల్ స్కూటీ ఛార్జింగ్ పెడుతుండగా పేలడంతో ఆ ఇల్లు కూడా మంటలకి అంటుకొని ఈ ప్రమాదం జరిగింది. అతి తొందరలోనే ఘటన స్థలానికి ఫైర్స్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పడం జరిగింది. కొన్న మూడు నెలల్లోనే ఇలాంటి ప్రమాదం జరగడం చాలా బాధాకరమని, దానివల్ల ఇల్లు కూడా పాక్షికంగా కాలిపోయి నష్టపోయామని బేతి తిరుపతి వివరించారు.

ప్రపంచ మత్స్య పారిశ్రామిక దినోత్సవ సందర్భంగా జెండాను ఆవిష్కరించిన

-ముదిరాజ్ సంఘాలు....

నిజాంపేట్ ,నవంబర్ 21 (మన వార్త ప్రతినిధి రాజు)
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి నిజాంపేట్ లో ప్రపంచ మత్స్య పారిశ్రామిక దినోత్సవం సందర్భంగా ముదిరాజ్ నాయకులు జెండాను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ నిజాంపేట్ లో ముదిరాజ్ భవనానికి స్థలానికి కేటాయించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో తెల్లారి వీరేష్ ముదిరాజ్, సాయి ముదిరాజ్.

సీఎంఆర్ఎఫ్ పేద,మధ్య తరగతి ప్రజలకు వరం కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి

తెలంగాణస్టేట్ఇంచార్జ్,భాస్కర్ చారి,నవంబర్21,మనవార్త. ఉప్పల్.
సీఎంఆర్ఎఫ్ పేద,మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ సర్కిల్లోని ఉప్పల్, చిలుకానగర్, రామంతాపూర్ ప్రాంతాలకు చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం రజిత పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెన్రెడ్డి రఘుపతి రెడ్డి,తుమ్మల దేవిరెడ్డి,ఆగంరెడ్డి మంచాల రఘు,అసలాం,మాశెట్టి రాఘవేందర్,పూజారి హనుమంత్, ఆనంద్ ప్రభు,మంద సుమన్ రెడ్డి,బజారు నవీన్ గౌడ్,రంగుల శేఖర్ పాల్గొన్నారు.

వరకట్న హత్యలను,వేధింపులను అరికట్టాలి..

జగిత్యాల, నవంబర్ 21 (మన వార్త ప్రతినిధి సాకేత)
పోగుల లత హత్యపై సమగ్ర విచారణ చేపట్టండి.దోషులకు శిక్ష పడేలా చేసి చిన్నారి బాబు కు న్యాయం చేయండి.నిర్మల్ జిల్లా ఎస్పీ కి విజ్ఞప్తి చేసిన పోగుల లత కుటుంబీకులు, ప్రజా సంఘాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సమాజంలో జరుగుతున్న వరకట్న హత్యలను, వేధింపులను అరికట్టాలని పోగుల లత న్యాయ పోరాట కమిటి ఆధ్వర్యంలో గురువారం నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలకు లత కుటుంబీకులు, మహిళా, ప్రజా, హక్కుల సంఘాల నాయకులు కలిసి విజ్ఞప్తి చేశారు. జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లికి చెందిన పోగుల (సంద) లత నిర్మల్ జిల్లా దస్తూరాబాద్ మండలం రేవోజిపేట లో ఈనెల 8న హత్య జరిగిన సంగతి తెలిసిందే.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తో పాటు డిఎస్పీ ఎ.గంగారెడ్డి లకు వేర్వేరుగా ప్రత్యేక వినతి పత్రాలు అందజేశారు. నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలం రేవోజీపేట లో ఈ నెల 8న జరిగిన అదనపు వరకట్న వేధింపుల హత్యలో మరణించిన పోగుల లత కేసు పట్ల పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి చట్ట పరంగా సరైన న్యాయం చేయాలని వారు జిల్లా ఎస్పీని కోరారు. పోగుల లత వివాహం జరిగిన నుండి హత్య జరిగిన రోజు వరకు చోటు చేసుకున్న సంఘటనలు, అదనపు వరకట్న వేధింపులు, లత హత్య పై గల అనుమానాలను, ఇతరత్రా విషయాలను ఆ వినతి పత్రాల ద్వారా జిల్లా ఎస్పీ కి వివరించారు. ఇలాంటి వరకట్న హత్యలు, వేధింపులు, బాల్య వివాహాలు, మహిళలపై అఘాయిత్యాలు చోటు చేసుకోకుండా చూడాలని పోగుల లత న్యాయ పోరాట కమిటి ఎస్పీ డా.జానకి షర్మిల ను కోరారు. లత హత్యనే ఈ రాష్ట్రంలో చివరి హత్య కావాలని,నిర్మల్ జిల్లా ఎస్పీని కలిసిన వారిలో పోగుల లత న్యాయ పోరాట కమిటి కన్వీనర్ అయిన ఐద్వా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్గొండ పద్మ, కో- కన్వీనర్లు గా ఉన్న చైతన్య మహిళా సంఘం రాష్ట్ర నాయకురాల్లు కే.శ్రీదేవి, ఒటారికారి శ్రీదేవి, సుశీల, పోగుల మల్లేశ్వరి, జల, పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి, రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముని మడుగుల మల్లన్న, మున్సిపల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దేవి సత్యం, భారత నాస్తిక సమాజం ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కన్వీనర్ బొమ్మెన రాజ్ కుమార్, ఖానాపూర్ బానాస, ప్రజా సంఘాల నాయకులు బొమ్మెన రాకేష్, రజక ఉద్యోగుల సంక్షేమ సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షులు డా. యం.గజ్జారాం.

సీఎం రేవంత్ రెడ్డిది.అభివృద్ధి పర్యటన కాదు...

-ఇది అబద్ధాల పర్యటనలా ఉంది.
-వేములవాడ ప్రెస్ మీట్ లో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు....

వేములవాడ నవంబర్ 21 (మన వార్త ప్రతినిధి దిబ్బేటి ప్రవీణ్) వేములవాడ ప్రాంత ప్రజలు ఆశించిన స్థాయిలో ముఖ్యమంత్రి పర్యటన కొనసాగలేదని బి ఆర్ ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెలిమెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. వేములవాడ లోని ఆయన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ను తిట్టడం కొడంగల్ విషయాన్ని మాట్లాడడం తప్ప వేములవాడ ప్రాంత అవసరాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడలేదన్నారు. గత తొమ్మిదిన్నర కాలంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రాంతం అభివృద్ధి కాలేదని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ముఖ్యమంత్రి ప్రారంభించిన శంకుస్థాపన చేసిన వాటిలో బీఆర్ఎస్ హయాంలోనివే అన్నారు. ప్రాంతంలో రాష్ట్రానికి గుండెకాయ లాంటి మిడ్ మానేరు ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించి పూర్తి చేయలేదన్నారు. 2014లో బారాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాజెక్టును పూర్తి చేసిందన్నారు. ప్యాకేజీ 9 పడవపడి ఉందని ముఖ్యమంత్రి స్థాయిలో మాట్లాడడం తగదన్నారు. చేతకాని అసమర్ధత వలన ఏడాది కాలంలో ఎలాంటి పనులు చేయలేదన్నారు. బిఆర్ఎస్ నాయకులు ప్రతిపక్ష నాయకులు తిట్టడానికి సమయం వెచ్చించారని అన్నారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం 32 కోట్లు వెచ్చించి స్థలాన్ని సేకరించినట్లు చెప్పారు. 70 కోట్లతో కట్ట నిర్మించి నట్లు చెప్పారు. గుడి చెరువులో ఎల్లప్పుడు నీరు ఉండాలని మధ్య మానేరు నుంచి పైప్లైన్ ద్వారా నింపడంతో పాటు ఆలయ ధర్మంగుండంలో నిళ్లను నింపడంతో పాటు ఆలయగదుల నిళ్ల సౌకర్యం కోసం ఐదు కోట్లు వెచ్చించి నీటిని నింపేందుకు పనులు చేపట్టినట్లు చెప్పారు. బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధి కోసం భక్తుల సౌకర్యం కోసం 39న్నర గంటల భూమిని సేకరించినట్లు చెప్పారు ఇది ఆలయ అభివృద్ధిలో భాగం కాదని ప్రశ్నించారు ఆలయ అభివృద్ధి కోసం 150 కోట్లు వెచ్చించినట్లు తొమ్మిదినర యేండ్ల కాలంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం 4500 కోట్లు వెచ్చించినట్లు చెప్పారు.

సభను సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్

వేములవాడ నవంబర్ 21 (మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)
బుధవారం రోజున వేములవాడలో జరిగిన సభకు తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి వచ్చిన సందర్భంగా సభను విజయవంతం చేసిన ప్రజలకు మరియు పాత్రికేయ మిత్రులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. వేములవాడ నియోజకవర్గానికి 1000 కోట్ల నిధులను కేటాయించడం ఈ వేములవాడ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. పది సంవత్సరాల్లో చేయని పనులు పది నెలల్లో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని వారన్నారు, ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినటువంటి ప్రతి ఒక్క పనిని తూచా తప్పకుండా నెరవేస్తున్న పెద్దలు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసకి వేములవాడ పట్టణ ప్రజల తరపున రాజన్న భక్తుల తరపున వారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, అన్నారం శ్రీనివాస్, పులి రాంబాబు గౌడ్, అబ్దుల్ రజాక్, తంగేళ్ల గణేష్, తోట రాజు, వస్త్రాది కృష్ణ, ఖమ్మం గణేష్, తోట లహరి, కుతాటి రాజేశం, కొక్కుల రాజు, నాగుల మహేష్, పోతుగంటి వెంకన్న, మర్రిపల్లి రాజు, తదితరులు ఉన్నారు.

టీబి చాంపియన్స్ కి అవగాహన ఏర్పాటు

ఇల్లంతకుంట నవంబర్: 21 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో గురువారం రోజున ఎంపీడీవో సమావేశ మందిరంలో టీబి చాంపియన్స్ కి శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య అధికారి డాక్టర్ వసంతరావు.పాల్గొని సిరిసిల్ల జిల్లాలో క్షయ వ్యాధి కేసులు తగ్గించడం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు.దానికిగాను ప్రభుత్వం చేపడుతున్నటువంటి చర్యలు వివరించడం జరిగింది.టిబి ఛాంపియన్స్ అనగా క్రితం టీబి వ్యాధికి గురై మందులు వాడి వ్యాధి నుండి కోలుకొని నయమైన వారిని టీబి చాంపియన్స్ గా పిలవబడతారు.ఈ టీబి చాంపియన్స్ కి.టీబీ వ్యాధి పట్ల పూర్తి అవగాహన కల్పించి వ్యాధి నిర్ధారణకు తీసుకోవాల్సిన పరీక్షలు మరియు ట్రీట్మెంట్ గురించి వివరంగా వివరించి చెప్పడం జరిగింది.ఈ శిక్షణ అనంతరం వారి సబ్ సెంటర్ పరిధిలో జరిగే గ్రామసభలు,మహిళా సంఘాల మీటింగ్లు, పాఠశాలలలో.మరియు గ్రామ గ్రామాన జరిగినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రజలు ఎక్కడైతే ఎక్కువమంది వుంటారు ఆ ప్రదేశాలలో వారు టిబి వ్యాధి పట్ల అక్కడ ప్రజలకు వివరించి చెప్పడంతో పాటు వారి సొంత అనుభవం కూడా ప్రజలకు వివరించి ప్రజలలో టీబీ వ్యాధి పట్ల జాగ్రత్తలు పూర్తి అవగాహన కల్పించాలని తెలియజేశారు.